క్లుప్తంగా

బ్రహ్మోత్సవాల ఆదాయం రూ.1.18 లక్షలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఫణిగిరి గట్టుపై ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల ఆదాయం రూ 1.18 వచ్చింది. బుధవారం పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో హుండీలు లెక్కించారు. గట్టు వద్ద కొబ్బరికాయలు అమ్ముకునే వేలం ద్వారా రూ.30 వేలు, తైబజార్ ద్వారా రూ.20 వేలు, హుండీలో రూ.68,838లు రాగా మొత్తం రూ.1,18,838ల ఆదాయం లభించినట్లు ఆలయ ఈఓ కొండా రెడ్డి తెలిపారు. దేవాదాయ అధికారులు కేవీ చలపతిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

హుజూర్‌నగర్ : పట్టణంలో ఇటీవల మృతి చెందిన రైస్ మిల్లు డ్రైవర్ పిచ్చయ్య కుటుంబానికి టీఆర్‌ఎస్‌కేవీ, సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో రూ.32 వేల ఆర్థికసాయాన్ని బుధవారం అందజేశారు. నాయకులు ఉపేందర్, శీలం శ్రీను, మల్లయ్య, సైదులు, యర్రయ్య, వెంకన్న, అంజి డ్రైవర్లు, కార్మికులు పాల్గొన్నారు.

ప్రెస్ అకాడమీ చైర్మన్‌ను కలిసిన సీపీఐ నాయకులు



శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న గన్నా చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు

చిలుకూరు : ఇటీవల ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమితులైన శ్రీనివాస్‌రెడ్డిని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు బుధవారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంత విలేకరులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆయనను కోరినట్లు తెలిపారు.

తాళం వేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపలసింగారంలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయం ప్రధాన గేటుకు మంగళవారం రాత్రి తాళం వేసిన మాజీ చైర్మన్ కదిర వెంకటరెడ్డి, తదితరులపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆలయ వైస్ చైర్మన్ సాముల బ్రహ్మారెడ్డి బుధవారం తెలిపారు. ఆలయ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఆధ్వర్యంలో ఆలయ బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని ఇటీవల హైకోర్టు ఉత్తర్వులు సైతం జారీ చేసినట్లు ధర్మకర్తలు రెక్కల శంభిరెడ్డి, పల్లె నాగిరెడ్డి తెలిపారు.

వికలాంగుల హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

మోతె : వికలాంగుల హక్కుల చట్టం-2016ను పకడ్బందీగా అమలు చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ కోరారు. ఈమేరకు బుధవారం మోతె మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ యాదవేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయనను సన్మానించారు .కార్యక్రమంలో సంఘం జిల్లా క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ జింజిరాల సుధాకర్, కొల్లూరి ఈదయ్య, గడ్డిపల్లి సుమతి, మండల మహిళా అధ్యక్షురాలు తురక నాగమ్మ, వీరమ్మ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

నేరేడుచర్ల : విద్యార్థులకు సైన్స్‌తోనే విజ్ఞానం పెంపొందుతుందని లయన్స్ క్లబ్ సభ్యులు, క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సుంకరి క్రాంతికుమార్ అన్నారు. బుధవారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో క్రాంతికుమార్ పాల్గొని మాట్లాడారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ ముంద్ర ఆదినారాయణ జ్ఞాపకార్థం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు ఎల్. శ్రీనివాస్, ల యన్స్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, జిలకర రా మస్వామి, విశ్వనాథ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో బుధవారం సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. 60 విభాగాలకు చెందిన సైన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ బుస్సా సులోచన, ఉపాధ్యాయులు రమ్య, సైదులు, హర్ష, వీరయ్య, రజియా, హనీఫా, భాగ్యలక్ష్మి, మల్లిక పాల్గొన్నారు.

చిలుకూరు : మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాగా విద్యార్థుల సైన్స్ ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్‌జీ శివకుమారి, ఉపాధ్యాయులు స్వామి, వెంకట్‌రెడ్డి, చందా రాములు, అరుంధతి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

శాస్త్ర, సాంకేతికంగా అభివృద్ధి చెందాలి

మోతె : పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు శాస్త్ర సాంకేతికంగా అభివృద్ధి చెందాలని ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు కొత్తపల్లి రాంరెడ్డి అన్నారు .బుధవారం నామవరం ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ ప్రయోగాలు ప్రదర్శించారు. విద్యార్థులకు సైన్స్‌పై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు సుధీర్, జయప్రకాష్, కృష్ణయ్య, జానకిరాములు, ముత్యాలు, రామనర్సమ్మ, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నేరేడుచర్ల : పెంచికల్‌దిన్నలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

కోదాడఅర్బన్ : సైన్స్ డే, వికసిత భారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం సనా ఇంజనీరింగ్ కళాశాలలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పరోవా డ్రోన్ టెక్నాలజీ, బెంగుళూరు సహవ్యవస్థాపకుడు, రిసోర్స్ పర్సన్ రోహిత్ దాచర్ల పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్‌ఎస్ నాగప్రసాద్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎస్‌ఆర్‌ఎం పాఠశాలలో..

ఎస్‌ఆర్‌ఎం పాఠశాలలో బుధవారం సైన్స్‌డేను పురస్కరించుకుని విద్యార్థులు శాస్త్రీయ ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించారు. ప్రాజెక్టులను జన విజ్ఞాన వేదిక నాయకులు స్వామి, రామనర్సయ్య పరిశీలించి విద్యార్థులను అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ కేసినేని శ్రీదేవి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోదాడఅర్బన్ : విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాలపై అవగాహన పెంచుకోవాలని కేఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగు అన్నారు. బుధవారం కోదాడలోని శ్రీచైతన్య స్టార్ కిడ్స్ స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ దినోత్సవంలో ప్రాజెక్టుల ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసాచారి, పాఠశాల ఏజీఎం మురళీకృష్ణ, రీజనల్ ఇన్‌చార్జ్ దండా వెంకటయ్య, ప్రిన్సిపాల్ వీరారెడ్డి, ప్రవీణ్, నర్సింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : విద్యార్థుల సైన్స్ ప్రయోగాలను పరిశీలిస్తున్న సీఐ జి.చరమందరాజు

మాస్టర్ మైండ్స్ స్కూల్‌లో..

సైన్స్‌డే సందర్భంగా మాస్టర్ మైండ్స్ స్కూల్‌లో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టుల ప్రదర్శనను ప్రిన్సిపాల్ పొట్ట కిరణ్‌కుమార్ ప్రారంభించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్లోబల్ కాన్సెప్ట్ స్కూల్‌లో..

కోదాడలోని గ్లోబల్ కాన్సెప్ట్ స్కూల్‌లో సైన్స్‌డే సందర్భంగా విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో కూడిన ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ చిట్యాల శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో..

పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం సైన్స్‌డే సందర్భంగా విద్యార్థునులకు సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ నాగార్జునరావు, రమేష్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

శాస్త్ర, సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలి

హుజూర్‌నగర్ : శాస్త్ర, సాంకేతిక అంశాల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సీఐ జి.చరమందరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ ముత్తయ్య, హెచ్‌ఎం, ఉపాధాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కోదాడఅర్బన్ : శ్రీచైతన్య స్కూల్‌లో ప్రాజెక్ట్‌లను పరిశీలిస్తున్న కేఆర్‌ఆర్ ప్రిన్సిపాల్ నాగు



చిలుకూరు : సైన్స్ ప్రయోగాల చార్ట్‌లను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



మోతె : సైన్స్ ప్రయోగాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

కోదాడఅర్బన్ : కోదాడలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. కోదాడలో 8 పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు పరీక్ష రాశారు. కేఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 288 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 12 మంది గైర్హాజరయ్యారు. ఎస్‌వీ జూనియర్ కళాశాలలో 321 మంది విద్యార్థులకు 310 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. సుగుణ జూనియర్ కళాశాలలో 321 మందికి 20 మంది గైర్హాజరయ్యారు. శ్రీవిద్య జూనియర్ కళాశాలలో 270 మందికి 19 మంది గైర్హాజరయ్యారు. శ్రీవాగ్దేవి కళాశాలలో 311 మందికి 292 మంది విద్యార్థులు హాజరయ్యారు. వాగ్దేవి జూనియర్ కళాశాలలో 313 మందికి 11 మంది గైర్హాజరు కాగా 302 మంది పరీక్ష రాశారు. సిటీ సెంటర్ కాలేజీలో 31 మందికి గాను 29 మంది పరీక్ష రాశారు. ఇదే కళాశాలలో ఒకేషనల్ విద్యార్థులు 232 మందికి 199 మంది హాజరయ్యారు. ఎంఎస్ కళాశాలలో 287 మంది విద్యార్థులకు 282 మంది విద్యార్థులు పరీక్ష రాశారని సంబంధిత అధికారులు తెలిపారు. కాగా, పరీక్షా కేంద్రాలను ఆర్డీఓ, కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి పర్యవేక్షించారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : పట్టణంలో ఏర్పాటు చేసిన రెండు పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు పరీక్షకు 618 విద్యార్థులకు గాను 37 మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 271 మంది విద్యార్థులకు 20 మంది గైర్హాజరు కాగా 251 మంది హాజరయ్యారు. ప్రియదర్శిని కళాశాలలో 347 మంది విద్యార్థులకు 17 మంది గైర్హాజరు కాగా 330 మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు.



నేరేడుచర్లలో విద్యార్థులను తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి పంపుతున్న సిబ్బంది

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. నేరేడుచర్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, స్పందన జూనియర్ కళాశాల, గరిడేపల్లి మోడల్ స్కూల్‌లో 263 మందికి గాను 233 మంది విద్యార్థులు హాజరయ్యారని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్ మాధవి తెలిపారు.

దర్జీలను ప్రభుత్వం ఆదుకోవాలి



కోదాడఅర్బన్ : కుట్టుమిషన్ సృష్టికర్త విలియమ్స్ హోవే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టైలర్స్



నేరేడుచర్ల : టైలర్స్ యూనియన్ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

నేరేడుచర్ల : రెడీమేడ్ దుస్తుల ప్రభావంతో పూర్తిగా దెబ్బతిన్న దర్జీలను ప్రభుత్వం ఆదుకోవాలని టైలర్స్ యూనియన్ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు చాంద్‌పాషా కోరారు. బుధవారం నేరేడుచర్లలోని చౌరస్తా వద్ద సీనియర్ టైలర్ ఎస్‌కే సైదులు టైలర్స్ యూనియన్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీనివాసాచారి, రాజేష్, లతీఫ్, జోసఫ్, పుల్లయ్య, సిద్దయ్య, వెంకటేశ్వర్లు, మైబెల్లి, ఆనంద్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా టైలర్స్ డే

మునగాల : మండల కేంద్రంలో బుధవారం టైలర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టుమిషన్ కనుగొన్న విలియమ్స్ హోవే చిత్రపటానికి టైలర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టైలర్స్ అసోసియేషన్ సభ్యులు నాగుల పరుశరాములు, షేక్ జానిమియా, యాక్స్ జానీ, షేక్ హుస్సేన్, సాల్లేటి వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనివాస్, గోపయ్య, రామారావు, పి.సత్యం, షేక్ సైదా, తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : రెడీమేడ్ దుస్తుల రాకతో టైలర్స్ జీవితాలు దయనీయంగా మారాయని, ప్రభుత్వం ఆదుకోవాలని మండల టైలర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు పిండిప్రోలు రామచంద్రయ్య కోరారు. బుధవారం ప్రపంచ టైలర్స్‌డే సందర్భంగా మఠంపల్లిలో విలియమ్స్ హోవే చిత్రపటానికి నివాళులర్పించారు. సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు సైదులు, ఏడుకొండలు, కోశాధికారి గూడ నరసింహారావు, నాయకులు నరసింహారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : దర్జీల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు కోరారు. బుధవారం హుజూర్‌నగర్‌లో టైలర్స్‌డే జరుపుకున్నారు. కార్యక్రమంలో బాజీ ఉల్లా శ్రీరాములు, సతీష్, రామారావు, సత్యనారాయణ, డేవిడ్, సోములు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రామకృష్ణ పాల్గొన్నారు.

కోదాడఅర్బన్ : కోదాడలోని గాంధీ పార్క్ వద్ద టైలర్ డే దినోత్సవాన్ని నవోదయ టైలరింగ్ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లాబక్షు, కార్యదర్శి మునిగంటి నాగాచారి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టుమిషన్ సృష్టికర్త విలియమ్స్ హోవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చాంద్‌పాషా, సూర్యాప్రకాష్‌లు మాట్లాడుతూ టైలర్ దుకాణాలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్‌కె నాగుల్‌మీరా, హరీష్, సమీర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పించాలి

రాష్ట్ర ప్రభుత్వం టైలరింగ్ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టైలర్స్‌డే సందర్భంగా బుధవారం కోదాడలోని సీఐటీయూ కార్యాలయంలో షేక్ జానీ అధ్యక్షతన జరిగిన టైలర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు సీఐటీయూ సీనియర్ నాయకుడు జట్టుకొండ బసవయ్య, యూనియన్ అధ్యక్షుడు షేక్ జానీ, కార్మికులు కాజామియా, మస్నా, పాషా, వెంకన్న, నాగాచారి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

నేరేడుచర్ల : మండలంలోని దాసారంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పలువురు విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, రాజకీయ నాయకులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాయిని సుధాకర్, ఉపాధ్యాయులు బుర్రి పుల్లయ్యయాదవ్, యడవల్లి సత్యనారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.



స్వపరిపాలన వేడుకలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

వైభవంగా ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠ మహోత్సవం



ధ్వజస్తంభానికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నడిగూడెం : మండలంలోని వల్లాపురం రెవెన్యూ పరిధిలో గల శ్రీ బాలకోటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రభాతసేవ, ఆవాహిత దేవతా పూజలు, గణపతి పూజ, భీజాన్యాసములు, యంత్రప్రతిష్ఠ, కళాన్యాసం, ఆలయ బలిహరణ, తదితర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ అభివృద్ధికి కృషి

చిలుకూరు : బేతవోలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చైర్మన్ భాషం సైదులు అన్నారు. బుధవారం చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామ పీఏసీఎస్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. చైర్మన్ సైదులును కొనసాగించాలని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేసేలా కమిటీ సభ్యులు తీర్మానించారు. కాగా, సమావేశానికి ఏడుగురు డైరెక్టర్లు హాజరుకావడంతో కోరం పూర్తికాగా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సంఘం సీఈవో సయ్యద్ పాషా, డైరక్టర్లు చందా శ్రీను, పండ్ల శ్రీను, తాళ్ళూరి ప్రసాద్, పాయిలీ కృష్ణ, అనంతు ప్రమీళ, కాంపాంటి గంగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్డీఓకు ఫిర్యాదు

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని కొమరబండలో గల సర్వే నంబర్ 71బై1లోని ఎకరం 64 సెంట్ల భూమిని ఓ వ్యక్తి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని సంపెట రవిగౌడ్ బుధవారం ఆర్డీఓకు ఫిర్యాదు చేశాడు. 1980 నుంచి 2015 వరకు ఆ భూమి ప్రభుత్వ భూమిగానే పాత రికార్డుల్లో చూపిస్తుందని, ఆ తర్వాత నాటి అధికార పార్టీని అడ్డుపెట్టుకొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఆరోపించారు.

విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

గరిడేపల్లి : గురువారం మండలానికి చేరుకుంటున్న బీజేపీ విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ పోకల వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం గరిడేపల్లి మండల కేంద్రంలో నిర్వహి ంచిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ విజయ సంకల్ప యాత్ర పార్లమెంట్ ఎన్నికలకు గీటురాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాలిశెట్టి అంజయ్య, సుందరి రమేష్, మన్నెం మట్టారెడ్డి, రావుల ఆంజనేయులు, నరేందర్‌రెడ్డి, జానకిరాంరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రికెట్ క్రీడాకారుడికి ప్రోత్సాహకం

మఠంపల్లి : మండలంలోని భీల్యానాయక్‌తండాకు చెందిన జాతీయ క్రికెట్ క్రీడాకారుడు సతీష్‌నాయక్‌కు డిల్లీలో జరుగనున్న నేషనల్ మీట్‌కు ఎంపికయ్యాడు. నిరుపేద విద్యార్థి కావడంతో డిల్లీలో పోటీలకు వెళ్లేందుకు బుధవారం మఠంపల్లిలో సతీష్‌కు కిషోర్‌రెడ్డి రూ.5వేల ప్రోత్సాహకం అందజేశారు.

స్థలం ఇప్పించాలని వినతి

హుజూర్‌నగర్ : పట్టణంలో వంద ఏళ్ల నుంచి తమ స్వాధీనంలో ఉన్న స్థలాన్ని తమకే ఇప్పించాలని ఇట్టిమళ్ల వెంకటేశ్వర్లు, జానకిరాములు, రామకృష్ణ కోరారు. ఈ మేరకు బుధవారం తహసీల్దార్ నాగార్జునరెడ్డికి వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని గోవిందపురంలో వాటర్ ట్యాంక్ పక్కన గల స్థలంలో వంద ఏళ్లుగా తమ తాత, ముత్తాతలు ఇట్టిమళ్ల రామయ్య, కోటయ్య వారి పూర్వీకుల నుంచి దాదాపు మూడు కుంటల స్థలంలో మోరం పోయించి పెంట దిబ్బగా వాడుకుంటున్నామని చెప్పారు. మున్సిపాలిటీ అధికారులు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు మొదలు పెట్టారని తెలిపారు. దీంతో స్పందించిన తహసీల్దార్.. ఆర్ఐ షరీఫ్‌ను విచారణకు పంపారు.

డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

నడిగూడెం : ఆటోడ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని నడిగూడెం ఎస్ఐ జి.అజయ్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఆటోడ్రైవర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆటోల్లో ప్రయాణికులను సీట్లకు సరిపడా ఎక్కించుకోవాలని, అదనంగా ఎక్కించుకుంటే చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజా ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రజా ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. బుధవారం వేపలసింగారంలో ఎంపీటీసీ గోపిరెడ్డితో కలిసి ఆయన సీసీ రోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడారు. మంత్రి ఉత్తమ్ ద్వారా మంజూరైన ఎస్‌డీఎఫ్ నిధులు రూ. 40 లక్షలతో సీసీ రోడ్డు పనులు, రూ.10 లక్షలతో శ్మశానవాటికలో ప్రహరీ నిర్మాణం పనులు చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెక్కెర వీరారెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి గిరిజాకుమారి, మాజీ సర్పంచ్ జయరాజు, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.